

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 28 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 25-01-2026 | పేజీలు :12 | వెల :03/-


నేడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి.. నివాళులర్పించిన సీఎం చంద్రబాబు..




## ఆ ఇద్దరు నేతలకు కేటీఆర్ లీగల్ నోటీసులు!




హైదరాబాద్, జనవరి24 పల్లె వెలుగు

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తన న్యాయవాదుల ద్వారా లీగల్ నోటీసులు( పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు కేటీఆర్. తనపై, తన కుటుంబంపై నిరాధార, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు గానూ ఈ లీగల్ నోటీసులు జారీ చేసినట్టు స్పష్టం చేశారు. నోటీసులు అందిన ఐదు రోజుల్లోగా స్పందించని పక్షంలో, సివిల్, క్రిమినల్ చట్టాల ప్రకారం.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వీరు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు.బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు.. వెంటనే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్షాధారాలు లేకుండా కేవలం దురుద్దేశ పూర్వకంగా, నిజమైన రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే కేంద్రమంత్రి బండి సంజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు న్యాయస్థానంలో ఉన్నప్పటికీ.. చట్ట వ్యతిరేకంగా మరోసారి నోరు పారేసుకున్నారన్నారని ఆగ్రహించారు.

## ఆపరేషన్ సిందూర్‌పైనే అభిప్రాయ భేదాలు శశిథరూర్ వెల్లడి



న్యూఢిల్లీ పల్లె వెలుగు :

పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు. అయితే ఈ విషయంలో తాను క్షమాపణ కోరనని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన కేంద్ర ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉండటం సొంత పార్టీ నుంచి విమర్శలకు దారితీసింది.(కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానికి కట్టుబడి ఉన్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు తాను రాసిన ఆర్టికల్‌ను థరూర్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆర్టికల్ రాశానని, ఉగ్రదాడులకు తగిన సైనిక స్పందన ఉండాలని అందులో చెప్పానని, అభివృద్ధిపై దృష్టిసారించిన భారత్ దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేయాలని అందులో పేర్కొన్నానని చెప్పారు. తాను ఏదైతో అభిప్రాయపడ్డానో అదేవిధంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు.

## కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ పలు కీలక అంశాలపై చర్చ



అమరావతి, జనవరి 24 పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం విమానాశ్రయంలో కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వీఐపీ లాంజ్‌లో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేశ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో లోకేశ్‌ది కీలకపాత్ర

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 24

రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో టీడీపీ శ్రేణులు నిర్వహించిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు, రొట్టెలు, పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ.. 'ఆధునిక రాజకీయాలకు కొత్తదిశ చూపుతున్న యువనాయుడు మంత్రి లోకేశ్. పేరు కంటే పనితో రాజకీయ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

## సంపాదకీయం

### కర్పూరి స్ఫూర్తితో కొత్తతరం కదలాలి



'దేశానికి స్వాతంత్ర్యం వస్తే మా బడుగుజీవుల బతుకుల మార్పునకు ఏం చేస్తారో చెప్పండ'ని స్వాతంత్రోద్యమ కాలంలోనే తన దార్శనిక ఆలోచనలతో ప్రశ్నించారు జ్యోతిరావు పూలే. కర్పూరి స్ఫూర్తితో కొత్తతరం కదలాలి. 'దేశానికి స్వాతంత్ర్యం వస్తే మా బడుగుజీవుల బతుకుల మార్పునకు ఏం చేస్తారో చెప్పండ'ని స్వాతంత్రోద్యమ కాలంలోనే తన దార్శనిక ఆలోచనలతో ప్రశ్నించారు జ్యోతిరావు పూలే. న్యాయం కోసం నిలిచి పోరాడారు. దేశంలో బీసీ రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టిన మహోన్నతుడిగా ఆయనను బీసీలోకం మననం చేసుకుంటుంది. కర్పూరి ఠాకూర్‌కున్న దార్శనికతే సామాజిక దృక్పథంగా నిలిచి మండల్ కమిషన్ అమలుకు దోహదకారి రాజ్యమేలుతున్న కాలాన్ని ఒక నిరాడంబరుడిగా, ఒక సత్యాగ్రహిగా ఆత్మస్థైర్యంతో నిలిచి గెలవటం చరిత్రలో నూతన అధ్యాయం. కర్పూరి ఠాకూర్ నిరుపేద మంగలి కుటుంబం నుంచి వచ్చినా,పుట్టిన ఆయన సామాజిక ఉద్యమకారుడుగా బడుగుల పక్షాన పోరాడారు. రెండుసార్లు ముఖ్యమంత్రి అయినా ఆయన నివాసం మాత్రం పూరిపాకే. చితికిపోయిన బతుకుల కోసం, ఛిద్రమైన పేదల భవిత కోసం నిరంతరం తపించారు. మారుమూల గ్రామాలలో బడులు, కాలేజీలు కట్టించారు. మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలేల దారిలో నడుస్తూ బడుగుల భవితను మార్చేది జ్ఞానమేనని నమ్మి సేవలందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ నాయకురాలు పసుల సుజాతకు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు
- కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జూపల్లి
- కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు.

## యువత చేతిలో అస్త్రం

- ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు
- ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించుకొనే వజ్రాయుధం
- ఓటు హక్కును మరవొద్దు, బాధ్యతను తాకట్టు పెట్టవద్దు
- నేడు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం




## భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గించే యోచనలో అమెరికా

- రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేస్తేనే.. భారత్‌పై మోపిన భారీ సుంకాల్ని తగ్గిస్తామని అమెరికా హెచ్చరించింది.
- భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించింది.
- భారత్‌పై విధించిన సుంకాల్ని తగ్గించే యోచనలో అమెరికా
- భారత్‌పై విధించిన సుంకాల్ని 25 శాతం వరకు తొలగించనున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెసెంట్ అన్నారు.

## ప్రయాణికుల క్షేమమే మన లక్ష్యం కావాలి

- ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చడమే లక్ష్యం
- విధి నిర్వహణలో ఉండే డ్రైవర్లు అత్యంత జాగ్రత్త, నిబద్ధతతో సేవాలందించాలి
- రోడ్డు భద్రతను విధిగా పాటించాలని సూచించారు.
- ప్రాణాలకు భద్రత ఉండేలా డ్రైవింగ్‌లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
ఆదివారం 25-01-2026

## హలో నిరుద్యోగి–చలో విజయవాడ

-ఈనెల 30న నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగి రణభేరి.

-కొలువులకై కొట్లాడుదాం రండి




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో నిరుద్యోగ యువతకు నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ రణభేరి వాల్ పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేడు మాట తప్పి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మోసం చేస్తున్నారని వారన్నారు. ఉద్యోగాలు లేని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తా ఉన్నప్పటికీ నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారని వారు తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసినటువంటి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొలువుల కోసం కొట్లాడుదాం రండి అనే నినాదంతో జనవరి 30న రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఏకమై నిరుద్యోగ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి నేపథ్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగ లోకం ఉద్యోగాల సాధన కోసం కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయ, సురేష్, రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


## స్వచ్ఛ రథం ప్రారంభం




బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 24 :

కూటమి ప్రభుత్వం విన్నూ త్నమైన రీతిలో నూతనంగా చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాన్ని బండి ఆత్మకూరులో శనివారం ప్రారంభించారు. మహిళలు తమ ఇంట్లో ఉన్న వ్యర్థ పదార్థాలను బయట పారవేయకుండా ఈ స్వచ్ఛ రథానికి అందజేస్తే అందుకు అనుగుణంగా ఇళ్లకు అవసరం ఏ చిన్న చిన్న వస్తువులను ఈ స్వచ్ఛ రథం ద్వారా అందజేయడం జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి ఎంపీడీవో గాయత్రి డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఏపీవో వసుధ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి కృష్ణారెడ్డి మాజీ మండల కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, పరమటూరు సొసైటీ చైర్మన్ సాయిబాబా రెడ్డి తో పాటు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 24 :

బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీస్ సిబ్బంది చీపురులు పట్టి స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేసుకున్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్ మోహన్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్









పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా కొరకు పోలీస్ కవాతును నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు.ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీ కి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిథిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు.ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, ఏ ఆర్ పోలీసులు,సివిల్ పోలీసులు,హోంగార్డ్స్ సిబ్బంది, ఎన్ సి సి విద్యార్థులు,స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని, ది.26.01.2026 తేది సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం పోలీసు జాగిలాలు “హాని,మార్షల్ “ గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్దులను చేసింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావలి ఐపీఎస్ ,రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్,సురేష్ బాబు ఆర్.ఎస్.ఐ లు ఉమామహేశ్వర రెడ్డి,మనోహర్ లు పాల్గొన్నారు.

## బజాజ్ ఫైనాన్స్ లో జరిగిన ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి -సిపిఎం డిమాండ్

-అధిక వడ్డీలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆడిట్ జరిపించాలి.

-సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని బజాజ్ ఫైనాన్స్ లో అధిక వడ్డీల పేరుతో ప్రజలను పీల్చి పిప్పి చేసి వేధింపులకు గురి చేస్తూ లక్షల రూపాయలు అధిక వడ్డీలుగా వసూలు చేస్తున్నారని వీటి పై న్యాయవిచారణ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆడిట్ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బజాజ్ ఫైనాన్స్ కార్యాలయం దగ్గర సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి వెంకట లింగం పట్టణ కమిటీ సభ్యులు జైలాల్ ఆటో యూనియన్ నాయకులు చైన్ సింగ్, చంటి, నాయక్,రమేష్ బాబు, సాలెయ్య, శ్రీనివాసులు వీరితోపాటు మరో 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బజాజ్ ఫైనాన్స్ లో అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫోన్ కాల్స్ మరియు ఇంటికి వెళ్లి వారిని వేధింపులకు గురి చేస్తున్నారని అలా చేయడం సరింది కాదని అడిగేందుకు వెళ్లిన సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పై అక్కడ పనిచేస్తున్న సిబ్బంది దాదాపు పదిమంది దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడి గొంతు నులిమెందుకు రావడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి రౌడీలను ప్రోత్సహిస్తూ లక్షలు అర్జిస్తున్న బజాజ్ ఫైనాన్స్ పైన ఆర్బిఐ రూల్స్ ప్రకారం వడ్డీలు వసూలు చేయకుండా అధికంగా వసూలు చేస్తున్నారని, కావున జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ బజాజ్ ఫైనాన్స్ సంస్థ పైన ఆడిట్ చేయించాలని కోరారు . ఇప్పటికే ఎంతోమంది బాధితులు వీరు వేధింపులకు చనిపోవడం జరిగిందని తెలిపారు . ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని దాడికి పాల్పడడమే కాకుండా మళ్లీ కేసులు పెట్టడం ఎవరికి చెప్పుకున్నా భయపడేది లేదు మేము అధిక వడ్డీలు వసూలు చేస్తాం మా ఇష్టం మా సంస్థకు లాభాలు రావడం కోసమే పనిచేస్తామని, ఎవరైనా మా గురించి మాట్లాడితే ఎంతకైనా తెగిస్తామని అవసరమైతే దేనికైనా వెనకాడబోమని దురుసుగా ప్రవర్తించడం జరుగుతుందని తెలిపారు . సాధారణ ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఎవరికి చెప్పాలో తెలియక వీరి బెదిరింపులకు భయపడి అధిక వడ్డీలు కడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వీరి ఆగడాలను అరికట్టకుంటే అధిక వడ్డీలు కట్టలేక ఎంతో మంది ప్రజలు తీవ్రంగా నష్టపోతారని మనస్థాపానికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు అందరూ బజాజ్ ఫైనాన్స్ సంస్థ పైన అదేవిధంగా ఇతర ఫైనాన్స్ సంస్థల పైన ఆర్బిఐ రూల్స్ ప్రకారం కాకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపైన విచారణ చేపట్టెందుకు స్పందించాలని అన్నారు. వీరి ఆగడాల పైన రాబోయే కాలంలో సిపిఎం పార్టీగా అన్ని పార్టీలను, ప్రజా సంఘాలను, ప్రజలను ఐక్యం చేసి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

## కందుల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

ఎకరాకి ఆరు క్వింటాలే కాకుండా రైతు పండించే ప్రతి గింజ కొనుగోలు చేయాలి.

ఏపీ రైతు సంఘశీ డిమాండ్.





పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 24):-

బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో, ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేయడం మైనది.ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు సి హెచ్. మద్దిలేటీ స్వామి,పి.రామ మోహన్, శనివారం పరిశీలించడం జరిగింది. కొనుగోలు కేంద్రం దగ్గర ఉన్న రైతులను,రైతు సంఘం నాయకులు అక్కడి పరిస్థితులను రైతులను అడిగారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బేతంచెర్ల మండలం లోని అన్ని గ్రామాలలో కంది పంటను సుమారు 30 వేల ఎకరాలలో సాగు చేశారని, కొనుగోలు కేంద్రాలు రంగాపురంతో పాటు,ప్రతి గ్రామంలోనూ ఏర్పాటుచేస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు.ఇతర గ్రామాలనుండి ఇక్కడికి కందులు తీసుకొని రావాలంటే రవాణా ఖర్చుల భారం పడుతుందన్నారు. ఈ సంవత్సరంలో అధిక వర్షాలు కురువడం వల్ల,పంటదిగుబడి బాగా తగ్గిందన్నారు. ప్రభుత్వం ఎకరాకు ఆరు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుందని, తేమ శాతం 12 కు మించి ఉంటే అధికారులు తీసుకోవడం లేదని జల్లాడ వేస్తే చాలా నష్టపోవలసి వస్తుందని రైతులు క్వింటాకి 180 రూపాయలు ఖర్చవుతుందని వాపోయారు. రైతు సంఘం నాయకులు అధికారులతో మాట్లాడుతూ హమాలీ ఖర్చు ప్రభుత్వమే భరించాలని, రవాణా చార్జీలు ప్రభుత్వమే భరించాలని, రైతులు అధిక వర్షాల వల్ల చాలా నష్టపోయారని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఆలస్యం చేసినందువలన,రైతులు దళారులకు తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోయారని, ఉన్న కొంతమంది రైతుల కందులను ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,అధికారులకు తెలిపారు.మార్క్ ఫెడ్ అధికారులు మాట్లాడుతూ తేమశాతం 12 ఉన్న,ప్రతి రైతు కందులను కొనుగోలు చేస్తామని, రోజుకు 40 క్వింటాలు కొనుగోలు చేస్తున్నామని, ఇంతవరకు 15 వందల క్వింటాల్లు కొనుగోలు చేశామని, రైతుసంఘము నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ అధికారులు, రైతులు, హమాలీలులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ల దినోత్సవం





**నంద్యాల బ్యూరో జనవరి 24 (పల్లె వెలుగు ):_**

నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఈ సందర్భంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్తగా నమోదు అయిన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేయడం, అలాగే స్వేచ్ఛాయుత మరియు న్యాయమైన ఎన్నికల్లో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాల్సిన అవసరాన్ని వివరించారు. ఓటు హక్కు ప్రతి పౌరునికి కలిగిన విలువైన హక్కు మరియు బాధ్యత అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులకు నా భారతదేశం, నా ఓటు అనే అంశంపై డిబేట్ నిర్వహించి అనంతరం హాటల్లో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి నాగరాజు, అధ్యాపకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం నిర్వహణ





**నంద్యాల బ్యూరో జనవరి 24 (పల్లె వెలుగు ):**

నంద్యాల శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం రాష్ట్రీయ బాలిక్ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి. లీలావతి దేవి ,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశువు సంక్షేమ సాధికారీత అధికారిణి. మహిళా మరియు శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి, హాజరై విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, స్వావలంబనపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, బాలికల అభివృద్ధి దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం 24 జనవరి 2026 న మధ్యాహ్నం 2:10 గంటల నుండి 3:30 గంటల వరకు కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించబడింది. కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో వి. నాగమణి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## స్వచ్ఛాశీంధ్ర - స్వర్ణాంధ్ర లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి






**-ఎంపీపీ బుగ్గన నాభూషణశీ రెడ్డి.**

**బేతంచెర్ల పల్లె వెలుగు (జనవరి 24 ):-**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేటువంటి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలాయంనందు ఈ కార్యక్రమం నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,ఎంపీడీవో ఫజల్ రహమాన్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్వచ్ఛంద్ర - స్వర్ణ ఆంధ్ర లో భాగంగా మండలానికి 19 బుష్ క్రాస్ లు, 128 చెత్తబుట్టలు గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు చొరవ తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రతి ఒక్కరూ భాగస్వాములు చేసుకొని పారిశుధ్య కార్మికులకు సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు. అనంతరం వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉప్పల ట్రస్ట్ క్రీడా దుస్తుల పంపిణీ

**విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి.. ఉప్పల**




**తలకొండపల్లి జనవరి 24, ప్రతినిధి/రామానుజన్, (పల్లె వెలుగు దినపత్రిక):**

తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉప్పల చారి టబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సమకూర్చిన క్రీడా దుస్తులను శనివారం గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, ఆమనగల్ ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు గుద్దేటి విష్ణు మాట్లాడుతూ.. ఉప్పల ట్రస్ట్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, నిరుపేద విద్యార్థులకు సహకారం అందజేస్తామని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు గుద్దేటి విష్ణు (బొల్లంపల్లి విష్ణు), దుగ్గపురం శివుడు, కాలూరి మల్లయ్య, గుమ్మకొండ మల్లారెడ్డి, కోడిగంటి వెంకటయ్య, కడారి యాదయ్య, దేశం నరేష్ రెడ్డి, కర్ణాకర్, కడిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు.

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 26వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీన నిర్వహించబోమని స్పష్టం చేశారు. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి అనవసరమైన ప్రయాసలకోర్చి నంద్యాల జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.?

## 28 నుంచి నంద్యాల జిల్లాలో బీజేపీ కీలక సమావేశాలు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇంచార్జి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి రాయలసీమ పర్యటనలో భాగంగా ఈనెల 28 నుంచి 30 వరకు నంద్యాల జిల్లాలో అసెంబ్లీ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల షెడ్యూల్ ఇలా ఉంది. ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు ఆళ్లగడ్డ అసెంబ్లీ సమావేశం, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు నంద్యాల అసెంబ్లీ సమావేశం జరుగుతాయి. 29వ తేదీన ఉదయం 10.30 గంటలకు బనగానపల్లె అసెంబ్లీ, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు డోన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన ఉదయం 10.30 గంటలకు నందికొట్కూరు అసెంబ్లీ సమావేశం, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీశైలం అసెంబ్లీ సమావేశం ఆత్మకూరు పట్టణంలో జరుగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ఆయా అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు వంద శాతం హాజరు కావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. అలాగే క్రియాశీలక సభ్యులు, సీనియర్ నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరూ పార్టీ కండువా ధరించి రావాలని, మండల అధ్యక్షులు తమ మండల కమిటీ సభ్యులతో వెంటనే సంప్రదించి సమావేశాల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రకటనపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె చంద్రశేఖర్, ఏ శివకృష్ణ యాదవ్, ఒంటెద్దు బండి కిరణ్ లు సంయుక్తంగా తెలిపారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి కే.శ్రీనివాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం వీరికి ఈవో శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం ,కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
ఆదివారం 25-01-2026

# ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కెనాల్ కు సాగునీరు విడుదల

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

పల్లె వెలుగు నంద్యాల



నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నాలుగు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు, మల్యాల పంపు హౌస్ రెండు మోటార్ల ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో శనివారం సాగునీరు విడుదల చేయడం జరిగిందనీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్ 2వ తేదీ నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వివిధ ప్రాజెక్టుల నిర్వహణ పరిస్థితి, ఈ రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై సమగ్రంగా చర్చించి, ఈ జనవరి 15 తరువాత కే.సి. కెనాల్‌కు నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు చేపట్టిన అత్యవసర మరమ్మత్తుల కారణంగా డ్యాం నుండి నీటి విడుదల పరిమితమై, అందుబాటులో ఉన్న నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోయిందనీ, ఈ సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలోనే నీటి సరఫరా విషయంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో కే.సి. కెనాల్ పరిధిలోని మొత్తం ఆయకట్టు ఒక పంటకు పూర్తి సాగు నీరు అందించడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రబీ పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, అవాస్థవ ప్రచారం రైతులు నమ్మవద్దని ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన ఎరుపు వర్ణము ఆక్టివిటీ



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల యందు 24/ 1/ 2026వ తేదీ అనగా శనివారము ఎరుపువర్ణం ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ఎరుపువర్ణం దుస్తులు ధరించి,ఎరుపువర్ణపు వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా ఎరుపు వర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ఎరుపు వర్ణం చారిత్రాత్మకంగా ధైర్యం, త్యాగం, ప్రమాదం లతో ముడిపడి ఉంటుంది. ఆనందాన్ని మరియు అదృష్టాన్ని సూచిస్తుందని అన్నారు .ఆధునిక సర్వేల ప్రకారం ఈ ఎరుపువర్ణము వేడిని, కార్యాచరణను, అభిరుచిని, కోపం మరియు ప్రేమతో సంబంధం ఉన్నాయి అని తెలుస్తుంది ఇంత విశిష్టత కలిగిన ఎరుపువర్ణం రోజును జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మేడం విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# నంద్యాల లో ట్రాఫిక్ నియంత్రణపై మంత్రి ఫరూక్ ప్రత్యేక దృష్టి

రూ. 3 కోట్లతో చామకాల్వ పై బ్రిడ్జి నిర్మాణం.
ఎన్ కే రోడ్డు -ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం.
శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి.
వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ట్రాఫిక్ రద్దీని శాశ్వత ప్రాతిపదికన నియంత్రించేందుకు వీలుగా స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చర్యలు చేపట్టారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న లో - లెవెల్ బ్రిడ్జి వద్ద వరదల సమయంలో రాకపోకలు బంద్ కష్టాలు, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్జీవో కాలనీకి శ్రీనివాస నగర్ - నూనెపల్లె (ఎన్ కే రోడ్డు ) నుంచి రాకపోకల అనుసంధానం చేస్తే ట్రాఫిక్ నియంత్రణకు మార్గం సుగుమం అవుతుందని మంత్రి ఫరూక్ దూరదృష్టి తో ఆలోచించి సంబంధిత అధికారుల చేత ప్రతిపాదన చేయించి, ఆ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారి( ఎన్ కే రోడ్డు )లోని కేసీ కెనాల్ కార్యాలయం ఎదురుగా శ్రీరామ థియేటర్ - అప్సర బార్ భవనం మధ్య ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామ కాల్వ పై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి ( డి ఎల్ ఆర్ బి) నిర్మాణం కోసం రూ.3.075 కోట్లు( మూడు కోట్ల, 7 లక్షల 50 వేలు) మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. **డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో :** నంద్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ వెనుక వైపు చామకాలువపై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి(డి ఎల్ ఆర్ బి ) నిర్మాణంతో ఎన్జీవో కాలనీకి నేరుగా రాకపోకల అనుసంధానం ఏర్పడుతుంది. ప్రస్తుతం శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారిలో నుంచి ఎన్జీవో కాలనీకి రెండు మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయి. ఇందులో ఒకటి టేక్కే ఏటీఎం సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల మీదుగా దూరదర్శన్ కేంద్రం రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు జరుగుతున్నాయి. రెండవది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ వైపు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లేందుకు ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. భారీ వర్షాల సమయంలో చామకాల్వకు ఎగువ నుంచి వరద పోటెత్తితే రామకృష్ణ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న లో- లెవెల్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఎస్బిఐ కాలనీ నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి.వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురురోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ కి వెళ్లే మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా దృష్టి సారించి డిఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ థియేటర్- అప్సర బార్ మధ్య ప్రస్తుతం ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం పూర్తి అయితే మెయిన్ రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీంతో ఎన్జీవో కాలనీ, పొన్నాపురం కాలనీ మీదుగా విజయ డెయిరీ వరకు వెళ్లేందుకు నేరుగా రాకపోకలకు శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుసంధానం ఏర్పడుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని అధికార వర్గాల స్పష్టం చేస్తున్నాయి. మరో పక్క భారీ వర్షాల సమయంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న చామకాల్వ లో -లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రభావంతో ఎన్జీవో కాలనీకి రాకపోకలు నిలిచి పోవడం సమస్యకు శాశ్వతంగా చెక్ పడుతుంది. శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో వరదతో రాకపోకలు బంద్ అన్నమాట భవిష్యత్తులో వినపడదు. శ్రీరామ థియేటర్- అప్సర బార్ మధ్య ఉన్న రోడ్డులో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం, అటువైపు నుంచి ప్రస్తుతం ఉన్న మెటల్ రోడ్డును భవిష్యత్తులో బీటీ లేదా సిసి రోడ్డు గా మార్చేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. దీంతో నంద్యాల పట్టణంలో అత్యంత కీలకమైన ప్రాంతంగా ఉన్న ఎన్జీవో ప్రాంతానికి నేరుగా అనుసంధానం ఏర్పడి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారం అవుతుంది. **నంద్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం - మంత్రి ఫరూక్** నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. నంద్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్గత రహదారుల అనుసంధానం పై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఇందులో భాగంగానే ఎన్జీవో కాలనీకి అనుసంధానం కోసం ప్రస్తుతం ఉన్న రెండు మార్గాల్లో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని, మూడవ మార్గంను అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించాము. శ్రీరామ థియేటర్ వెనుక చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మిస్తే వరదల సమయంలో రాకపోకల బంద్ సమస్య పరిష్కారం, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ కూడా నియంత్రించబడుతుంది. శ్రీనివాస నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారి నుంచి డిఎల్ ఆర్ బి మీదుగా నేరుగా ఎన్జీవో కాలనీకి వెళ్లి రావచ్చు. చామకాల్వ 2.5 కి. మీ వద్ద డిఎల్ ఆర్ బి నిర్మాణానికి రూ. 3 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడం జరిగింది. తదుపరి చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేస్తాం. శాశ్వత ప్రాతిపదికన నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. **నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.. కేసీ కెనాల్ ఇంజనీర్లు** చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేసీ కెనాల్ డీఈ రవికుమార్,ఏఈ అబ్దుల్ మునాఫ్ వెల్లడించారు. ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు రోజుల వ్యవధిలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యచరణ అమలు చేయబోతున్నట్లు డిఈ, ఏఈ లు తెలిపారు.

# ఇండస్ట్రియల్ పార్క్ పేరిట అంజుమన్ ఇస్లామియా సంస్థకు చెందిన వక్ఫ్ భూములను తీసుకోవడం అన్యాయం



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

వైసీపీ మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలో అంజుమన్ ఇస్లామియా సంస్థకు చెందిన 72 కరాల వక్ఫ్ భూములను వక్ఫ్ బోర్డ్ చట్టాలను వ్యతిరేకిస్తూ కూటమి ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నేతలు డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల పక్షాన అందరికి మంచి చేయాలే కాని కేవలం రాజకీయంగా తమ అనుయాయులకు మాత్రమే మంచి చేసే కార్యక్రమాలను చేపట్టడం దారుణం అని మైనార్టీ నేతలు విమర్శించారు. వక్ఫ్ బోర్డుకు చెందిన ఆస్తులను అన్యాక్రాంతం చేస్తుంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న మైనార్టీ నేతలు పట్టించుకోకపోవడం బాధ్యత లేకుండా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. అంజుమన్ సంస్థ వక్ఫ్ ఆస్తులను ఇండస్ట్రియల్ పార్కు కేటాయించడం అన్యాయమని పేర్కొంటూ నేడు స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆదేశాలతో మీడియా సమావేశం నిర్వహించి వక్ఫ్ భూముల కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీఓను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నేతలు మాట్లాడుతూ....వక్ఫ్ భూములంటే ముస్లింలవని, అల్లాకు చెందిన ఆస్తులని, అటువంటి ఆస్తులను ఎవ్వరికి ఇవ్వరాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న మై నార్టీ నాయకులు ఆలోచించాలని, ఇప్పటి వరకు ఈ చర్యలపై ఎవ్వరూ నోరు మొదపలేదని అన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ కూడా వక్ఫ్ స్థలాలను కాపాడే ప్రయత్నం చేయలేదని, ఈ విషయాన్ని సీఎంతో చర్చిచలేదని విమర్శించారు. అల్లా ప్రాపర్టీ అన్యాక్రాంత కావడాన్ని వ్యతిరేకించాలని, కూటమి ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషనన్ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు అంతా ఏకతాటి పై వచ్చి ఉద్యమం చేపడతామని, ముస్లింల భలం ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. సమావే శంలో వైఎస్ఆర్సిపి జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి నంద్యాల జిల్లా సెక్రటరీ దేవనగర్ బాషా, కోఆప్షన్ సభ్యులు సలామ్ ముల్ల, , గన్నీ కరీం, షాఫీ మౌలానా, మాజీ కౌన్సిలర్ గౌస్,సోహెల్ రానా, మహబూబ్ బాషా,జుబెర్,గులాబ్ మహమ్మద్, కత్తి, దాదా తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ మహిళా వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం

**నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు క్రీడా పరికరాల పంపిణీ.**

**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో బాలికల ఆరోగ్య పరిరక్షణలో ఐఎంఏ మహిళా వైద్య విభాగం కృషిని కొనసాగిస్తుంది: నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
శనివారం జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల ప్రత్యేక పాఠశాలలో ఉన్న బాలికలకు పదివేల రూపాయల క్రీడా పరికరాలు మహిళా వైద్యులు అందజేశారు. నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ మర్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ బాలికల ఆరోగ్య, సామాజిక సంరక్షణ కోసం నంద్యాల ఐ ఎం ఏ మహిళా వైద్య విభాగం ద్వారా వివిధ పాఠశాలలలో బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ లపై, ఋతు స్రావ శుభ్రత,యుక్త వయసులో వచ్చే మార్పులపై వచ్చే మార్పులు, సామాజిక మాధ్యమాల వలన కలిగే ప్రయోజనాలు,దుష్పరిణామాలు, పౌష్టికాహారం గురించి వివరించడానికి సదస్సులను తరచూ నిర్వహిస్తున్నామని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలికలను చదువు లో, క్రీడలలో,సాంస్కృతిక కళలలో ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలకు సహకారం కొనసాగిస్తామన్నారు. ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ వైద్యులు నవజీవన్ పాఠశాలకు, గోపవరం మానసిక పాఠశాలకు ప్రతి ఏటా వివిధ రూపాలలో సహకరిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బధిర బాలికలు తమకు వినిపించక పోయినప్పటికీ పాట లో వస్తున్న సంగీతానికి అనుగుణంగా, వారి నాట్య గురువు చూపించే సంకేత భాష సహకారంతో లయబద్ధంగా చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆశ్చర్యపరిచాయి. ఈ కార్యక్రమంలో నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ,నంద్యాల మహిళా వైద్య విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ నర్మద,డాక్టర్ కల్పన, నవజీవన్ ప్రత్యేక పాఠశాల కరస్పాండెంట్ జాన్ మేరీ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, భాస్కర్, పాఠశాల బాల బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల సర్వసభ్య సమావేశంలో అభివృద్ధిపై సమీక్ష ప్రజాసేవే లక్ష్యం







పోరుమామిళ్ల జనవరి 24 (పల్లె వెలుగు)
పోరుమామిళ్ల మండలంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవన్‌లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సి. బాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకాగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. సుధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉండాలని, మిగిలిన కాలంలో ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మండలంలో రెవెన్యూ, మండల పరిషత్, విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారులు నివేదికల రూపంలో సిద్ధం చేసి, ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయించుకుని అమలు చేయాలని సూచించారు. అన్ని గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పులివీడు వద్ద ఏర్పాటు చేసిన మినీ మార్కెట్ యార్డ్ పనులు ఇప్పటికే 70 శాతం పూర్తయ్యాయని పేర్కొంటూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. రైతులకు ఇన్పుట్ విత్తనాలు, స్టోరేజ్ రూములు, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించి, బద్వేల్‌లోని పెద్ద రైతు బజారుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ మినీ మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేసి నాలుగు మండలాల రైతులకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. రంగసముద్రం పంచాయతీలో జగనన్న కాలనీకి వెళ్లే రహదారి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల అవసరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను కోరారు. ఏప్రిల్ నెలతో గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ముందస్తుగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచులను ఘనంగా సన్మానించి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే సాధ్యమని, ప్రభుత్వాల సహకారం లేకుండా రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి కష్టమని తెలిపారు. కొంతమంది అధికారులు అధికారంలో ఉన్న ప్రభుత్వానికే పరిమితమై పనిచేయడం వల్ల ప్రజాప్రతినిధులకు విలువ తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, మండల స్థాయి ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ పార్టీలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించి మంచి పేరు సంపాదించుకోవాలని హితవు పలికారు. రెవెన్యూ భూములు ప్రభుత్వ అధీనంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న ఏరియా సమస్యలు, భూ సంబంధిత సమస్యలను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి ఆన్‌లైన్ విధానంలో వేగంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, మండల ఎంపీటీసీలు, మండల సర్పంచులు, పలు శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోకుల షెడ్లను‘ ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







పల్లె వెలుగు నంద్యాల రూరల్.
పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల మండలంలో కానాల (2మినీ గోకుల షెడ్ల) , హై స్కూల్ కొట్టాలలో (1 మినీ గోకుల షెడ్) నూతనంగా నిర్మించిన ‘మినీ గోకుల షెడ్లను‘ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పశువుల సంరక్షణకు, పాల ఉత్పత్తిని పెంచడానికి ఈ మినీ గోకుల షెడ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, పిట్టల హనీఫ్, లాయర్ బాబు, హై స్కూల్ కొట్టాల రవి , స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు మండల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంపౌండ్ వాల్ మంజూరుకై మంత్రి లోకేష్ కు ఫిర్యాదు

**కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు**



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 24:
బండి ఆత్మకూరు లోని ముస్లింల స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్ కు బండి ఆత్మకూరుకు చెందిన బియ్య గారి అల్తాఫ్ హుస్సేన్ ఫిర్యాదు చేయడంతో అధికారులలో కదలిక వచ్చింది. ఈ విషయంపై సమగ్రంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు రంగంలోకి దిగారు. బండి ఆత్మకూరు లోని స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ కావాలని కోరుతూ అల్తాఫ్ హుస్సేన్ గత నాలుగు సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో కూడా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కావాలంటూ అనేకమార్లు ఫిర్యాదు చేశారు. కాంపౌండ్ వాల్ కు నిర్మాణానికి గతంలో నిధులు మంజూరైనప్పటికీ ఈ నిధులను గుట్టుచప్పుడు కాకుండా వెలుగోడుకు మళ్ళించారని ఆరోపణలు వినవచ్చాయి. గత ఏడాది అక్టోబర్ నెలలో ఇదే విషయంపై కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ మైనార్టీ కమిషనర్ కు లేఖ వ్రాశారని అల్తాఫ్ హుస్సేన్ పేర్కొంటున్నారు . నిర్మాణానికి 60 లక్షలు అవసరం ఉంటుందని లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయం పై అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తిరిగి అల్తాఫ్ ఈనెల ఆరవ తేదీన విజయవాడలో మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు సందేశం అందటం తో దీనిపై సమగ్రంగా విచారణ జరిపి నివేదిక పంపమని బండి ఆత్మకూరు మండల పరిషత్ అధికారులకు ఆదేశాలు అందాయి. శనివారం డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం కార్యదర్శి అక్బర్ తదితరులు బండి ఆత్మకూరులోని ముస్లిమ్స్ స్మశాన వాటికను సందర్శించారు. కాంపౌండ్ వాల్ కు ఏ మేరకు నిధులు అవసరమవుతాయో అన్న విషయంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ కూడా విచారించినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కాంపౌండ్ వాల్ కు అవసరమయ్యే నిధులు లేవని, మంజూరైన వెంటనే పనులు చేపట్టేందుకు గాను ఉన్నతాధికారుల అనుమతితో ప్రారంభించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారని బియ్య గారి అల్తాఫ్ హుస్సేన్ వివరించారు.

# ఆడపిల్లల సమగ్ర అభివృద్ధి పై అవగాహన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 24 :
జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ సాధికారిత అధికారి లీలావతి దేవి బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలకు ఆడపిల్లల సమగ్ర అభివృద్ధి సాధికారత కొరకు కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడం పై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు సమాజంలో అన్ని మానవ హక్కులు,గౌరవం, సమాన విలువలను పొందడానికి విద్య ఒకటే సరైన మార్గం అని పిడి లీలావతి పేర్కొన్నారు. సరైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ఇష్టంగా కృషి చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఆడపిల్లల పట్ల సామాజిక దృక్పథాలతో సానుకూల మార్పు తీసుకొని రావడానికి కృషి చేయాలని బాలికల ఆరోగ్యం పోషకాహారం తోపాటు శ్రేయస్సు గురించి అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ కు ముస్తాబు కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
ఆదివారం 25-01-2026

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్



**మహానంది, పల్లె వెలుగు**
గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అస్లాం భాష పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ శివానంద్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పశువులకు నట్టల నివారణ మందులును ఇచ్చారు. పాడి రైతులకు ఉచితంగా మందులను అందజేశారు.సర్పంచ్ అస్లాం భాష మాట్లాడుతూ.. వైద్య శిబిరాల్లో పశువులకు నట్టల నివారణ,గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నారని, మందులను ఉచితంగా అందజేస్తారని తెలిపారు.



## రజక సంఘం నేతలకు సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వం



**మార్కాపురం జనవరి 24 (పల్లె వెలుగు ):**
మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలకపాటి బాలచన్నయ్య ఆహ్వానం మేరకు నంద్యాల, గిద్దలూరు నియోజకవర్గ రజక సంఘం నేతలు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కలిసి కూటమి ప్రభుత్వం రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి సముచిత స్థానం కల్పించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని ఇకపై ఎలాటి ఇబ్బందులు అవమానాలు జరగకుండా సముచిత స్థానం కల్పించాలి అని వినతి పత్రం అందించారు చివరగా ఎమ్మెల్యేని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మంజీరా సీడ్స్ అధినేత స్టేట్ బోర్డ్ మెంబర్ మద్దిలేటి, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, గోస్పాడు మండల ఉపాధ్యక్షుడు మద్దిలేటి,నాగరాజు,తిరుపాలు, నగేష్, సుమంత్, సునీల్, నాగయ్య, గిద్దలూరు రజక అభివృద్ధి సంఘ నాయకులు , పాలకవీటి బాల చెన్నయ్య రజక సంఘం అధ్యక్షులు, సలజాములు ఖాదరయ్య గుడి అధ్యక్షులు తిమ్మనపల్లి గురవయ్య, ఆరవీటి శివశంకర్, కొమరోలు శ్రీనివాసులు, కొమరోలు సుబ్బారావు అలసందలపల్లి పాండు, అలహాలపల్లి,రామాంజనేయులు సరెడ్డి రెడ్డిపల్లి పెద్ద గురయ్యా చిలక రంగస్వామి, చిలక రమణ ,చిలక శ్రీనివాసులు బోయిల పల్లి సురేష్, అలసందడి పల్లి పుల్లయ్య సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేయాలి

**పల్లె వెలుగు**

పట్టణంలోని మిలిటరీ కాలనీలో చేనేతల స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని, బాధితులకు న్యాయం చేయాలని వైసీపీ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక కోరారు. శనివారం స్థలం కబ్జాకు గురయిన బాధితులతో కలసి ఆమె మాట్లాడుతూ ఎమ్మిగనూరు అంటేనే చేనేతలు అలాంటి చేనేతల స్థలాలు కబ్జాకు గురవడం చాలా భాదాకరమన్నారు.

# నంద్యాలలో “స్వచ్ఛ రథం“ ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల మండలం, కానాల గ్రామంలో నేడు ‘స్వచ్ఛ రథం‘ (చెత్త సేకరణ వాహనం) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథిలుగా విచ్చేసి, స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో పారిశుద్యాన్ని మెరుగుపరచడంలో భాగంగా ఈ స్వచ్ఛ రథాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారాలని, ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యం ప్రజల ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన వాతావరణం అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశుభ్రత విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలన్నారు. అలాగే మన దగ్గర ఉన్న అట్ట పెట్టలు, ప్లాస్టిక్ బాటిల్లు, ఇనుము మొదలగునవి పనికిరాని వస్తువులు ఏవైనా ఉంటే ఈ రథం వచ్చినప్పుడు వారికి రాబడిన ఇస్తే వారు తూకం వేసి దానికి సరిపడేంత డబ్బులు కానీ లేకుంటే ఇంట్లో వాడకానికి వస్తువులు గాని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి




సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, పిట్టల అనీఫ్ , లాయర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు మండల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలులో గంజాయి ముఠా గుట్టురట్టు: ఏడుగురు అరెస్ట్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నగరంలో గంజాయి సేవిస్తూ యువతను పెడదారి పట్టిస్తున్న ఏడుగురు వ్యక్తులను కర్నూలు నాలుగవ పట్టణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి పావు కిలో గంజాయిని, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆకస్మిక దాడి.. పాడుబడిన గదిలో పట్టుబడ్డ నిందితులు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసులు గంజాయి నిర్మూలనపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన్ నగర్, నిర్మల్ నగర్ సచివాలయాల సమీపంలో ఉన్న ఒక పాడుబడిన గదిలో గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రెవిన్యూ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో సదరు ప్రాంతంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో గంజాయి సేవిస్తున్న ఏడుగురు పురుషులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి: 250 గ్రాముల గంజాయి. గంజాయి సేవించడానికి ఉపయోగించే సాధనాలు (బాటిల్స్) నిందితులు వాడుతున్న రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు అరెస్ట్ అయిన వారిలో గంజాయి సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు కొత్తపేటకు చెందిన దుర్గా ప్రసాద్‌తో పాటు, సేవించడానికి వచ్చిన మరో ఆరుగురిని పోలీసులు గుర్తించారు. దుర్గా ప్రసాద్ (కొత్తపేట) – గంజాయి సరఫరాదారు బి. కుమార్ (గురు రాఘవేంద్ర నగర్). గౌతమ్ (పేట) సత్య ప్రణవ్ (బంగారుపేట)



హర్షవర్ధన్ (జోహారాపురం). సాయి కృష్ణ కాలనీ) సాయికుమార్ (గురు రాఘవేంద్ర నగర్) నిందితులందరిని అరెస్ట్ చేసి, ఈరోజు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. మూలాలపై ఆరా తీస్తున్నాం: సీఐ విక్రమ సింహా ఈ సందర్భంగా నాలుగవ పట్టణ సీఐ విక్రమ సింహా మాట్లాడుతూ.. నగరంలో గంజాయి సంస్కృతిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిందితులకు గంజాయి ఎక్కడి నుండి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులు ఎవరు? అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నామని తెలిపారు.

# గణతంత్ర వేళ.. కర్నూలులో హై అలర్ట్!





**-రైల్వే స్టేషన్‌లో డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు**
**-అడుగడుగునా నిఘా.. పార్శిల్ ఆఫీస్, ప్లాట్‌ఫారమ్ లపై పోలీసుల తనిఖీ**
**-అసాంఘిక శక్తులకు తావులేకుండా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలు మొదలవుతున్న నేపథ్యంలో, జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు రైల్వే స్టేషన్‌లో పోలీసులు భారీ ఎత్తున తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా రైల్వే ప్రాంగణాన్ని పోలీసులు జల్లెడ పట్టారు.డాగ్ స్క్వాడ్‌తో అణువణువూ తనిఖీ. కర్నూలు టూ టౌన్ సీఐ నాగరాజా రావు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు ఈ ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నాయి. రైల్వే స్టేషన్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన: రైల్వే పార్శిల్ కార్యాలయం వెయిటింగ్ హాళ్లు. అన్ని ప్లాట్‌ఫారమ్‌లు. స్టేషన్‌లో ఆగి ఉన్న రైలు బోగీలు.అన్నింటినీ డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి, వారికి భద్రతపై అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం: సీఐ నాగరాజా రావు ఈ సందర్భంగా సీఐ నాగరాజా రావు మాట్లాడుతూ.. రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచుతున్నామని తెలిపారు. “అసాంఘిక శక్తుల కదలికలను కనిపెట్టడానికి, ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా ఉండటానికి ఈ ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రయాణికులు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదు, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి“ అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్షర యోధులకు అండగా 'యూజేఎఫ్'







-సమాజ హితమే జర్నలిస్టుల ఊపిరి కావాలి

-ఘనంగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రథమ వార్షికోత్సవం

-కర్నూలు గడ్డపై జర్నలిస్టుల ఐక్యత..

-బైక్ ర్యాలీతో హోరెత్తిన నగరం

-డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రముఖులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.

నిజాయితీతో కూడిన జర్నలిజం సమాజానికి దిక్సూచి వంటిదని, అటువంటి వృత్తిలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా 'యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరమ్' (ఖజీఫ్) ఆవిర్భవించిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్‌లో యూజేఎఫ్ గౌరవాధ్యక్షులు పి. యూసఫ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ప్రథమ వార్షికోత్సవ సభ అట్టహాసంగా సాగింది. వ్యవస్థలను ప్రక్షాళన చేసే శక్తి మీకే ఉంది! ఈ వేడుకలకు విశిష్ట అతిథులుగా హాజరైన ఏపీ మీడియా ఫెడరేషన్ సీనియర్ నేత టి. మద్దులేటి, డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, సీనియర్ న్యాయవాది వై. జయరాజు, ప్రముఖ వైద్యులు డాక్టర్ అరుణ్ కుందవరం మాట్లాడుతూ జర్నలిస్టుల సేవలను కొనియాడారు. సామాజిక బాధ్యత: ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థ గాడి తప్పినా దానిని అక్షరాయుధంతో సరిదిద్దే గురుతర బాధ్యత జర్నలిస్టులపై ఉందని వారు పేర్కొన్నారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తత: క్షేత్రస్థాయిలో నిరంతరం ఒత్తిడితో కూడిన పనులు చేసే విలేకరులు తమ ఆరోగ్యాన్ని విస్మరించకూడదని, త్వరలో యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వానికి విన్నపం: 90 శాతం మంది జర్నలిస్టుల జీవితాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ప్రత్యేక ప్యాకేజీలు, రక్షణ చర్యలు చేపట్టాలని ఈ వేదిక ద్వారా డిమాండ్ చేశారు. నగర వీధుల్లో ఐక్యతా నినాదం.. అంతకుముందు, కోట్ల ఘాట్ నుంచి జిల్లా పరిషత్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ నగరవాసుల దృష్టిని ఆకర్షించింది. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ చేసిన నినాదాలతో నగరం హోరెత్తింది. అనంతరం యూజేఎఫ్-2026 నూతన క్యాలెండర్, డైరీని అతిథులు ఆవిష్కరించారు. సంస్థ గత ఏడాది కాలంలో చేపట్టిన సేవా కార్యక్రమాల నివేదికను జి. విజయ్ కుమార్ సభలో చదివి వినిపించారు. తరలివచ్చిన జర్నలిస్ట్ లోకం: ఈ సంబరాల్లో జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో నాయకులు చిన్న రామాంజనేయులు, ఎం. పరమేష్, రాజశేఖర్, మెట్రో మధు, వై.వి. రెడ్డి, వరప్రసాద్, లోకేష్, మధుసూదన్, వజ్ర రాజు, దామోదరం, సంజీవయ్య, యువతరం మధు, నాగేంద్రుడు, కరణ్, వారణాసి ప్రసాద్, రమేష్, కోడుమూరు లక్ష్మన్న, ఎమ్మిగనూరు వెంకటేష్, ఓర్వకల్లు చిన్న స్వాములు, ఉలిందకొండ జనార్ధన్, మల్లికార్జున, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# విద్యుత్ ఘాతంతో రైతు మృతి







మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో షేక్ కొలిమి మక్తుమ్(63) అనే రైతు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం స్థానికుల వివరాల మేరకు.. గాజుల పల్లెకు చెందిన షేక్ కొలిమి మక్తుమ్ తెలుగు గంగ కాల్వకట్ట సమీపంలోని జంగి రెడ్డి తువ్వ వద్ద తనకున్న మొక్కజొన్న పొలంలో నీరు పడుతుండగా ప్రమాదవశాత్తు సోలార్ కంచెకు విద్యుత్ తీగలు తగిలి సప్తై రావడంతో మృతి చెందారని తెలిపారు. అడవి పందుల నుంచి తన పంటను కాపాడుకునేందుకు సోలార్ ను ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఈ ప్రభాకర్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు. మృతునికి భార్య రమీజా, ఒక కూతురు, కుమారుడు సంతానం. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు, గ్రామస్తులు కోరారు.

# ఆదోని జిల్లా డిమాండ్‌కు ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి









## మంత్రాలయంలో బంద్‌తో ఉద్యమానికి రాజకీయ బలం ఆదోని జిల్లా సాధన జేఏసీ

మంత్రాలయం పల్లె వెలుగు జనవరి 24

మంత్రాలయం నియోజకవర్గంలో నిర్వహించిన ఆదోని జిల్లా బంద్ శాంతియుతంగా, ఘన విజయాన్ని సాధించింది. ఈ బందుకు మంత్రాలయం పట్టణం మరియు మండల పరిధిలోని పలు వ్యాపార సంస్థలు, ప్రభుత్వప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొన్నారు. బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ్యులు వై. బాలనాగి రెడ్డి తన అనుచర బృందంతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. రాఘవేంద్ర కూడలి వద్ద సుమారు గంటసేపు జరిగిన ధర్నాలో ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలోనే అత్యంత వెనుకబడిన డివిజన్లలో ఆదోని ఒకటని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతున్న ఆదోని జిల్లా ఉద్యమానికి వ్యతిరేకంగా స్వార్థపూరిత వ్యాఖ్యలు చేస్తున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యేను ఉద్దేశించి, దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మిగనూరు జిల్లా కావాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ని నేరుగా అడగాలని వ్యాఖ్యానించారు. పరిపాలన సౌలభ్యం కలగాలన్నా, రెవెన్యూ సేవలు ప్రజలకు అందుబాటులో రావాలన్నా ఆదోనిని జిల్లాగా చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. జేఏసీ కన్వీనర్ రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ, మార్కాపురం, మదనపల్లె, గుంటూరు, కాకినాడ వంటి జిల్లాలతో పోల్చుకుంటే ఆదోని డివిజన్ భౌగోళికంగా ఎంతో విస్తారంగా ఉందన్నారు. ఆదోనిలో ఆర్టీవో కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తే వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి సాధ్యమవుతుందని, పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించవచ్చని, విద్యా వైద్య సేవలు ప్రజలకు చేరువవుతాయని అన్నారు. జిల్లా కార్యాలయాలు కేవలం 40 కిలోమీటర్ల పరిధిలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, అన్ని అర్హతలు ఉన్న ఆదోనిని పాలక ప్రభుత్వం తక్షణమే జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భాస్కర్ యాదవ్, మాల ఉసేని, మోహన్, విజయుడు, కుమార్, దేవపుత్ర, నరసింహ పాల్గొన్నారు. అలాగే వైసీపీ సర్పంచ్ తెల్లాబండ్ల బీమయ్య, రఘు, పురుషోత్తం రెడ్డి, బూదూరు లక్ష్మీనారాయణ రెడ్డి, పెద్దకడబూరు ముక్కరన్న, అర్లప్ప, మంత్రాలయం సుందర్రాజు, రాజు వివిధ సంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు మోహన్,దస్తగిరి, రవి, కర్ణ, గబ్రియేల్, లోకేష్ మరియు వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆదోని జిల్లా ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.

# కొలిమిగుండ్ల మండలంలో మహిళా సమైక్య సంఘం ఏర్పాటు



కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్:-

ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కొలిమిగుండ్ల మండలంలో మహిళా సమైక్య సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన మహిళా సమైక్య సంఘం సభకు లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. నంద్యాల జిల్లా మహిళా సమైక్య సంఘం సెక్రటరీ లక్ష్మీదేవి, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సంజీవులు కొలిమిగుండ్లకు వచ్చి కొలిమిగుండ్లలో ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి హాజరైన మహిళలు పాల్గొని మహిళా సాధికారత, మహిళల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మహిళలు సంఘటితంగా ముందుకు వస్తేనే సమాజంలో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ సభలో మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలిగా రాధిక, సెక్రటరీగా అంజలీదేవి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హ మహిళకు అందేలా కృషి చేస్తానని, మహిళా సమైక్య సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సభ్యురాలు సభ్యునుకూడా ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘానికి తమ మద్దతు తెలిపారు.

# కొలిమిగుండ్ల మండలంలో ప్రారంభమైన స్వచ్ఛ రథం సరుకుల బండి




కొలిమిగుండ్ల విలేకరి మహేష్ (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్:-

కొలిమిగుండ్ల మండలంలో గ్రామాల పరిశుభ్రతను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో ఈరోజు స్వచ్ఛ రథం సరుకుల బండిని అధికారికంగా ప్రారంభించడం జరిగింది. గ్రామాల్లో చెత్త సేకరణ, తడి,పొడి చెత్త వేర్పాటు, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ స్వచ్ఛ రథం సేవలు అందించనున్నాయి. ఈ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుండి చెత్తను సక్రమంగా సేకరించి గ్రామాలను స్వచ్ఛంగా ఉంచడంలో స్వచ్ఛ రథం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని, తడి చెత్తను తడి చెత్తగా, పొడి చెత్తను పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ భారత్ మిషన్ మార్గదర్శకాల ప్రకారం కొలిమిగుండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ స్వచ్ఛ రథం సేవలను క్రమంగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. దీనివల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడటమే కాకుండా, వ్యాధుల నియంత్రణకు కూడాఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. స్వచ్ఛ రథం ప్రారంభంతో కొలిమిగుండ్ల మండలంలో పరిశుభ్రతకు కొత్త ఊపొచ్చిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# వెండి రికార్డ్ మెరపు..!

## ఔన్స్ ధర 100 డాలర్లకు చేరిక..




అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధరలు కనీవినీ ఎరుగని రీతిలో దూసుకుపోతున్నాయి. చరిత్రలో తొలిసారిగా కామెక్స్ మార్కెట్‌లో వెండి ఔన్సు (28 గ్రాములు) ధర 100 డాలర్ల మైలురాయిని అధిగమించింది. జనవరి 23న ఒక్కరోజే 7 శాతం పైగా ఎగిసి ఒక దశలో 103.26 డాలర్ల గరిష్ట స్థాయిని తాకింది. అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ఈ పరిణామం భారతీయ మార్కెట్‌పై కూడా తీవ్ర ప్రభావం చూపింది. దేశీయంగా కిలో వెండి ధర రికార్డు స్థాయిలో రూ.3,39,927 కు చేరి.. రూ. 3.40 లక్షల మార్కుకు చేరువలో నిలిచింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
ఆదివారం 25-01-2026

# పన్నులు చెల్లించి ప్రగతికి తోడ్పడండి

**నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
నగరంలోని మొండి బకాయిదారులు వెంటనే తమ పన్ను బకాయిలను చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ కోరారు. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శనివారం యూకాన్ షాపింగ్ సముదాయంలో చిట్స్ ఫండ్స్‌కు సంబంధించిన రూ. 3. 89 లక్షల పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత సముదాయాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బళ్లారి చౌరస్తాలోని ఒక రేడియం షాపును కూడా బకాయిల కారణంగా క్లోజ్ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఏజెడ్ ఫంక్షన్ హాల్, అపోలో టైర్స్, రేడియం షాపులను సీజ్ చేసేందుకు అధికారులు వెళ్లగా, వారు వెంటనే పెండింగ్ పన్నులను చెల్లించినట్లు తెలిపారు. పన్నుల వసూళ్ల విషయంలో ఎలాంటి సడలింపులు ఉండవని, బకాయిలు ఉన్న వారందరూ తక్షణమే చెల్లించాలని అదనపు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓలు జునైద్, స్వర్ణలత, వాజీద్, ఆర్‌ఐలు రాజు, భార్గవ్, తిప్పన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలి కమిషనర్ బాబు




**గూడూరు పల్లెవెలుగు జనవరి 24**
స్వచ్ఛతను సేవగా ప్రజలందరూ పాటించాలి స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలని గూడూర్ నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. సచివాల సిబ్బంది మరి మెప్మా సిబ్బంది తో కలసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగర పంచాయతీ నందు స స ప్రోగ్రాం లో భాగంగా గూడూర్ నగర పంచాయతీ ఆఫీస్ నుండి కర్నూల్ రోడ్ లోని ట్యాంక్ వరకు మున్సిపల్ కార్మికులు మరియు సిబ్బంది మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది ర్యాలీగా వెళ్లి పాత బస్టాండ్ ఆవరణలో మనవహారం గా నిలబడి ప్రతిజ్ఞ చేయడం జరిగినది మరియు నగర పంచాయతీ కమిషనర్ ఈ వారం థీమ్ ఏమనగా జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర ఆంధ్ర ఈ తీమును గురించి వివరించడం జరిగినది ప్రతి ఒక్కరూ ఇంట్లో టాయిలెట్ ను ఉపయోగించుకోవాలని మరియు బహిరంగబలం మూత్ర విసర్జన నిషేధమని కూడా ఇందుమూలంగా కమిషనర్ రమేష్ బాబు తెలియజేయడమైనది ప్రతి ఒక్కరు ఇవి పాటించవలసిందిగా ఆయన సూచించడం కూడా జరిగినది.

# బంగారంపైనే మదుపర్ల చూపు

**పల్లె వెలుగు**
పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్. భారతీయ ఈక్విటీ మార్కెట్లలో జోరు తగ్గడంతో ఇన్వెస్టర్లు సురక్షితమైన బంగారం వైపు మొగ్గు చూపుతున్నారని పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. దేశీయంగా ఆర్థిక మూలాలు బలంగా ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్త అనిశ్చితి, రూపాయి విలువ పతనం కారణంగా భారతీయ ఈక్విటీ మార్కెట్లు ప్రస్తుతం ఒక ఏకీకరణ దశలో ఉన్నాయని, ఈ క్రమంలో ఈక్విటీల కంటే బంగారం అత్యుత్తమ పనితీరును కనబరుస్తోందని పిఎల్ అసెట్ మేనేజ్‌మెంట్ తన తాజా నివేదికలో తెలిపింది. ప్రపంచవ్యాప్త అనిశ్చితి, ఇన్వెస్టర్ల అప్రమత్తత కారణంగా మార్కెట్ తీరు మందగించింది.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాదిగా నిలుస్తాయని, స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, నిత్య జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి గ్రామ స్థాయి వరకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# హిట్ కొడతా వెండితెర విజయం సాధిస్తా





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 24**
ఒక్క అవకాశం వస్తే తమ ప్రతిభను నిరూపించుకోవాలని వేలాదిమంది సినిమా పిచ్చోళ్ళు హైదరాబాద్ మహానగరంలో గిరగిరా తిరుగుతున్నారు. కానీ ఆ ఒక్క ఛాన్స్ తనే తీసుకొని, కర్నూలు జిల్లా నందవరం మండలం, మాచాపురం గ్రామానికి చెందిన, మాచాపురం అబ్దుల్ రహమాన్ యష్ట్ర "" జోకరా వీడు హేకరా " అనే చిత్రానికి స్క్రీన్ ప్లే దర్శకత్వం వహిస్తూ తప్పక హిట్ కొడతానని, రెండు సంవత్సరాల తన కృషికి మంచి ఫలితం దక్కిందని హోళగుంద నివాసి బాణాల మక్బుల్ తొలి పరిచయం హీరోగా, హైదరాబాద్ కు చెందిన నూతన తార రాజేశ్వరి రెడ్డి, ప్రధాన పాత్రలలో నేటి సమాజంలో తన తల్లికి చెల్లికి జరిగిన అన్యాయానికి ప్రత్యేక కోణంలో పరకాయ ప్రవేశం చేసి నేరస్తుల దృష్టిని మరలించి, తమ దృష్టిని జాగ్రత్తను హ్యాకింగ్ చేసే ప్రధాన అంశాలను జోడించి, ప్రతీకారం ఎలా తీర్చుకున్నాడు ప్రధాన అంశంగా, యష్ట్ర జోకరా వీడు హేకరా నూతన చిత్రం, త్వరలో తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నది. నూతన దర్శకుడు, మాచాపురం అబ్దుల్ రహమాన్ పదో తరగతి వరకు నందవరం మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుకున్నారు. మాచాపురం గ్రామానికి చెందిన మెహబూబ్ భాష, హుస్సేన్ బి, ఒకే కుమారుడు, మాచాపురం అబ్దుల్ రెహమాన్ వ్యవసాయ కుటుంబానికి చెందిన, గత పది సంవత్సరాలుగా, ఎమ్మిగనూరు నగరంలో ఆర్ఆర్ డిజిటల్ ప్రారంభించి, తన సహాయ మిత్రులు సిలివేరి వెంకటేష్, టైగర్ కాజా, నరేష్ గుప్తా, జుబేరు, మహబూబ్ బాషా, మిత్ర బృందంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి హైదరాబాద్ నగరంలో ప్రత్యేక మెలుకలు తీసుకున్న కొంతమంది మిత్రుల సహకారంతో యష్ట్ర జోకరా వీడు హేకరా చిత్రాన్ని చేపట్టారు. ఇటీవలే హైదరాబాద్ నగరంలో వర్ధమాన నటుడు మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్ బాబు మరియు నూతన తారాగణం సమక్షంలో ఈ సినిమా పోస్టర్ను విడుదల చేశారు. మొదటి లుక్ చాలా బాగుందని మంచు మనోజ్ నూతన దర్శకుడు మాచపురం అబ్దుల్ రెహమాన్ ను అభినందించారు. నవీన్ చౌదరి ప్రత్యేక ఆకర్షణగా, స్థానిక నటీనటులచే తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పగ ప్రతీకారం, క్రైమ్, సీరియస్, కామెడీ చక్కగా కుదిరాయని, సినిమా ఆటోగ్రఫీ, సంగీతం, ఈ చిత్రానికి ప్రాణమని, యువ దర్శకుడు మాచాపురం అబ్దుల్ రెహమాన్ తెలిపారు. 60 లక్షల రూపాయల భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని, ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలలో ఈ చిత్ర ప్రదర్శన ఉంటుందని, తెలుగు ప్రేక్షకులు, సినిమా ప్రేమికులు, తన ప్రయత్నాన్ని ఆశీర్వదిస్తారని, ఆర్ఆర్ స్టూడియోస్ ద్వారా నిర్మితమైన ఈ చిత్రానికి, కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం తనే తొలిసారిగా యష్ట్ర జోకరా వీడు హేకరా నూతన తారాగణంతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం రాయలసీమ ప్రేక్షకులు కర్నూలు జిల్లా నందవరం మండలం మాచాపురం గ్రామం యువ దర్శకుడు మాచపురం అబ్దుల్ రహమాన్ ఆశీర్వదిస్తారని, యష్ట్ర జోకరా వీడు హేకరా చిత్రం ప్రతి ఒక్కరు చూసి తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు ఆదరించి ఆశీర్వదించాలని, విజయవంతం చేయాలని యష్ట్ర " జోకరా వీడు హేకరా " చిత్ర యూనిట్, ప్రేక్షకులకు, సినిమా అభిమానులకు, ఆదరించి విజయం చేశారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం..."రద్దు

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
జనవరి 26 వ తేది సోమవారం భారత గణతంత్ర దినోత్సవం సంధర్బంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.(కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని కర్నూల్ ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# ముచ్చుమర్రి / మల్యాల నుండి కేసీ కెనాల్‌కు నీటి విడుదల







మొదటి 20 రోజులు నిరంతరాయంగా నీరు.
చివరి ఆయకట్టువరకు నీటి సరఫరా.
నీటిని పొదుపుగా వినియోగించాలి రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

కేసీ కెనాల్ పరిధిలో రబీ పంట వేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశంతో మొదటి 20 రోజులపాటు చివరి ఆయకట్టువరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముచ్చుమర్రి / మల్యాల పంప్ హౌస్ ద్వారా నీటి పంపిణీ అంశంపై నందికొట్కూరు , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో, అక్కడ ఉన్న 33 గేట్లకు మరమ్మత్తులు చేపట్టి భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఇతర రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేసీ కెనాల్‌లో 0 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకు నీటి ప్రవాహం తగ్గడంతో, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న, కంది, మినుము వంటి ఆరుతడి పంటలు, కొంత మేర వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కేసీ కెనాల్‌లో నీరు లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఇతర ప్రాంతాల్లో నీటిని పొదుపుగా వినియోగించి, అవసరమైన మేరకు నీటిని నిల్వ చేస్తూ రైతులకు విడుదల చేస్తోందన్నారు. ఈ విషయాన్ని నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం శాసనసభ్యులు... ఇన్‌చార్జ్ మంత్రి, జలవనరుల మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి మల్యాలముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అనుమతి ఇచ్చారని, దీని ద్వారా ఒక్క ఎకరా కూడా పంట నష్టం జరగకుండా రైతులకు నీటిని అందిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతులు నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలువ చివర ప్రాంతమైన గడివేముల మండల రైతులకు కూడా సమానంగా నీరు అందాలంటే, పై ఆయకట్టు రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని సూచించారు. నీటి వృథా జరిగితే చివరి ఆయకట్టు రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. నీటి నియంత్రణ కోసం రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలతో పాటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ క్రమబద్ధమైన వ్యవస్థను అమలు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు నీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున ముఖ్యమంత్రి, జలవనరుల మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రి లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# యువ ఓటర్ల నమోదుకు పటిష్ట చర్యలు

జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువ ఓటర్ల నమోదు ప్రక్రియకు ప్రతిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టరేట్ ఎఓ సుభాకర్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎ. నరేంద్ర కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాంరెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయం చేసుకుంటూ యువ ఓటర్ల ప్రత్యేక నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అంతేకాకుండా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ వివరించారు. అదే విధంగా స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. ఫార్మ్స్ 6, 7, 8 లను పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు







-రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్న కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ సూచనలతో ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రాంతాలలో, కూడళ్లలో ప్రజలతో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదని అన్నారు. మోటార్ సైకిల్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ


సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్

వెల్దండ,జనవరి,24 (పల్లె వెలుగు):



పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకమని చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాస్ అన్నారు, శనివారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చెక్కులను పంపిణీ చేశారు, అనంతరంఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు ,కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైసయ్య,ఉప సర్పంచ్ కొండలు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలూద్దీన్,వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో ఘనంగా షష్ఠి వేడుకలు



కమనీయం "సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం".
ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

పల్లె వెలుగు పాణ్యం.

ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు మాఘ శుద్ధ షష్టి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాఘ మాసము శుద్ధ షష్టి రోజున శ్రీ స్వామి వారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, క్రిష్ణయ్య స్వామి, రోహిత్ శర్మ, సుబ్బయ్య స్వామి వారు ఉదయం స్వామివారికి 108 లీటర్ల పాలాభిషేకము, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపం నందు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వేద మంత్రములతో విశేషాలంకరణలతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ కమనీయ కళ్యాణోత్సవం నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ లడ్డు ప్రసాదము, శేష వస్త్రములు, అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఏఎస్ఐ రఫీ, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.






# ముంపు నుంచి ఎర్రవల్లి గ్రామానికి విముక్తి కల్పించాలని వినతి

54వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

చారకొండ జనవరి 24 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక) :



డి ఎల్ ఐ జలాశయ ముంపు నుంచి ఎర్రవల్లి గ్రామానికి విముక్తి కల్పించాలని కోరుతూ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవికి వినతి పత్రం అందజేశారు. శని వారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీ సింగ్ ఆధ్వర్యంలో ఎంపీ ని కలిసి వినతి పత్రం సమర్పించి, తమ గోడును వెళ్ళబోసుకున్నారు. గోకారం రెవిన్యూ శివారులో డిండి- నార్లాపూర్ జలాశయం నిర్మించడంతో తమ గ్రామ పంచాయతీ పూర్తిగా పూర్తిగా ముంపునకు గురై రోడ్డున పడతామని, జలాశయాన్ని నిర్మించకుండా రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు. భూ నిర్వాసితులు మాట్లాడుతూ.. గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు , శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, 54 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా.. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్, భూ నిర్వాసితులు ఏకుల ప్రకాష్, పెద్దయ్య గౌడ్, నాగయ్య నాయక్, అల్వాల్, శేఖర్, బాలరాం, గోపి నాయక్, రాజు, లాలు, శ్రీరాములు, వెంకటయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
ఆదివారం 25-01-2026

## అల్ మెవా ఏపీ డైరీ 2026 ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (అల్ మెవా ఏపీ) నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన అల్ మెవా ఏపీ డైరీ2026 ను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు జనాబ్ ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నేడు నంద్యాలలోని వారి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు మైనారిటీ ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా రూపొందించిన ఈ డైరీ అభినందనీయమని పేర్కొన్నారు. అల్ మెవా ఏపీ సంఘం ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి వారికి రాష్ట్ర ఆల్మెవా రాష్ట్ర శాఖ తరపున రెండు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇందులో మొన్న సిరివెళ్ల మెట్ట దగ్గర జరిగిన బస్సు అగ్ని ప్రమాదానికి సంబంధించి 36 మంది ప్రయాణికులను తమ సమయ స్పూర్తితో కాపాడిన షేక్ మెహరాజ్ మరియు షేక్ సమీర్ లకు గణతంత్ర దినోత్సవం లో బ్రేవరీ అవార్డు ఇవ్వాలన అదేవిధంగా సిరివెళ్ల నిర్మితమైతున్న సపరేట్ ఉర్దూ హై స్కూల్ కు సంబంధించి ప్రహరీ గోడకు సంబంధించి పూర్తి చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్ మెవా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ భాష, ఉర్దూ డిఐ షేక్ అసముద్దీన్ సర్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ మొహమ్మద్ గౌస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ నబీ రసూల్ , మోమిన్ సైదుల్లా ,మిర్జా మాలిక్ బిగ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, డీఎస్ నూరుల్లా ప్రజలే రబ్బాని , సయ్యద్ అబ్దుల్ ముని ఎస్ఎంఎండి నమాన్ భాష , ఎం కరిముల్లా, షేక్షావలి,, అబ్దుల్ షరీఫ్ , సిరివెళ్ల అబిద్, , బి కరీముల్లా, సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఖలీల్ మరియు ప్రముఖులు పాల్గొని డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**మహానంది, పల్లె వెలుగు**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర ఎన్జీసీ డైరెక్టర్ స్రవంతి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాల, ఏపీ మోడల్ పాఠశాలలను ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి తమ ఆశయాలను సాధించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఎన్జీసీ కార్యక్రమాల్లో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుట, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నివారణ వంటి విషయాలు తెలుసుకుంటారని తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యాశాఖ అధికారులు రామసుబ్బయ్య, విజయ్ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, సర్పంచ్ కళ్ళే శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలులో 'మెడికల్ కిల్లర్స్' ఘాతుకం: లేడీ డాక్టర్‌పై ఇంజక్షన్‌తో దాడి

**సినిమా ఫక్కీలో స్కెచ్.. నర్సు నేతృత్వంలో 'పాయిజన్' ప్లాన్**

**కర్నూలు మెడికల్ కాలేజీ ప్రొఫెసర్‌పై కిరాతకం.. కేసు ఛేదించిన పోలీసులు**

**ముగ్గురు మహిళలు సహా నలుగురు నిందితులు అరెస్ట్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

అది నడిరోడ్డు.. పట్టపగలు.. ఒక బాధ్యతాయుతమైన డాక్టర్ తన విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి వెళ్తున్నారు. ఇంతలో వెనుక నుంచి ఒక 'మృత్యు పాశం' లాంటి బైక్ వచ్చి ఢీకొట్టింది. కిందపడిన ఆమెకు సాయం చేస్తున్నట్లు నటించి, చేతికి హెచ్ఐవీ ఇంజక్షన్‌ను దింపారు. రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఈ కిరాతక దాడి కేసు మిస్టరీని కర్నూలు పోలీసులు ఛేదించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నలుగురు నిందితులను కటకటాల్లోకి నెట్టారు. కుట్ర వెనుక 'నర్స్' హస్తం.. పక్కా ప్లాన్! కర్నూలు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రావణిపై జరిగిన ఈ దాడి వెనుక వృత్తిపరమైన కక్షలా లేక వ్యక్తిగత కారణాలా అన్నది పక్కన పెడితే, అమలు చేసిన తీరు మాత్రం ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. దాడి తీరు: ఈ నెల 9న వినాయక ఘాట్ సమీపంలో నిందితులు హోండా షైన్ బైక్‌తో డాక్టర్ స్కూటీని ఢీకొట్టారు. మాయమాటలు: ప్రమాదం జరిగిందని నమ్మించి, అటుగా స్కూటీపై వచ్చిన ఇద్దరు మహిళలు ఆమెను ఆటో ఎక్కించే నెపంతో పట్టుకున్నారు. ఘాతుకం: ఆ గందరగోళంలోనే నిందితుల్లో ఒకరైన నర్సు జ్యోతి, డాక్టర్ శ్రావణికి హెచ్ఐవీ సోకిన రక్తం లేదా ద్రవంతో కూడిన ఇంజక్షన్‌ను బలవంతంగా గుచ్చింది. వేట మొదలుపెట్టిన ఖాకీలు..బాధితురాలి భర్త డాక్టర్ గూ= కరుణ్ కుమార్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు సవాలుగా తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మార్గదర్శకత్వంలో డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ పి. శేషయ్య నేతృత్వంలోని మూడు బృందాలు గాలించాయి. సాంకేతిక ఆధారమే ఆయుధంగా: నిందితులు వాడిన బైక్ నంబర్లు, సీసీటీవీ ఫుటేజ్ మరియు సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు నిందితుల మూలాలను ఆదోని, మంత్రాలయం వరకు వెతికి పట్టుకున్నారు. బోనులో నిందితులు వీరే: పోలీసుల వేటలో పట్టుబడ్డ వారిలో కీలక సూత్రధారి బీచుపల్లి బోయ వసుందరతో పాటు, వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా ప్రవర్తించిన ఆదోని ఆదిత్య హాస్పిటల్ నర్సు కొంగే జ్యోతి, బూమా జశ్వంత్, బూమా శ్రుతి ఉన్నారు. వీరి నుంచి నేరానికి వాడిన రెండు బైక్‌లను సీజ్ చేశారు. పోలీసులకు ప్రశంసల జల్లు అత్యంత క్లిష్టమైన ఈ కేసును కేవలం 15 రోజుల్లోనే ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసిన ఎస్సై బాల నరసింహులు, ఆశాలత మరియు క్రైమ్ టీమ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు. ఈ దాడి వెనుక ఉన్న అసలు మోటివ్ ఏమిటనే కోణంలో విచారణ ఇంకా కొనసాగుతోంది.

# బాధితులకు అండగా ఉంటా–మాజీ పార్లమెంటు సభ్యులు బుట్టా రేణుక









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 24**

ఎమ్మిగనూరు పట్టణంలోని మిలిటరీ కాలనీ, 29వ వార్డులో, సర్వే నెంబర్ 574/1 పరిధిలో అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని సర్వే నంబర్లను తారుమారు చేస్తూ, తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి ఎమ్మిగనూరు పట్టణంలో అధికంగా నివసిస్తున్న చేనేత కుటుంబాలకు చెందిన ప్లాట్లను అక్రమంగా కబ్జా చేస్తున్నారని మాజీ ఎంపీ బుట్టా రేణుక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ కబ్జాల వెనుక అధికార పార్టీకి చెందిన బలమైన, ఉన్నతస్థాయి నేతల అండదండలు ఉన్న కారణంగా తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోబడి కబ్జాదారులకు సహకరిస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆమె ఆరోపించారు. బాధితుల వద్ద గతంలో అధికారుల ధ్రువీకరణతో జరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉండగా, వాటికి సంబంధించిన మూడు లింకు డాక్యుమెంట్లు కూడా స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. బాధితులు దాదాపు పది సంవత్సరాల కిందటే ఈ స్థలాలను కొనుగోలు చేసి, అప్పటి నుంచి నిరంతరం తమ స్వాధీనంలోనే ఉంచుకున్నారని, ఆ సమయంలో ఎటువంటి అభ్యంతరాలు లేకుండానే ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు జరిగాయని చెప్పారు. నిజంగా అప్పట్లో ఈ రిజిస్ట్రేషన్లలో ఏవైనా తప్పులు ఉంటే, రిజిస్ట్రేషన్ సమయంలోనే అధికారులు ఎందుకు ఆపలేదని, అప్పట్లో లేని సర్వే నంబర్ మార్పులు ఇప్పుడు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఈ స్థలాలకు సంబంధించి మున్సిపల్ శాఖ ద్వారా అసెస్‌మెంట్ నెంబర్లు కేటాయించబడ్డాయని, వాటర్ ట్యాక్స్ వసూలు చేశారని, ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కూడా పూర్తయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారులు అన్ని రికార్డులు పరిశీలించిన తరువాతే ఈ సౌకర్యాలు కల్పించి ఉండాలని, అదే సర్వే నంబర్లతో గృహ నిర్మాణాలకు కూడా అనుమతులు ఇచ్చిన విషయం ప్రభుత్వ రికార్డుల ద్వారానే స్పష్టమవుతుందని తెలిపారు. ప్రస్తుతం కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తుల పేర్లు తమకు తెలియకపోయినా, వారి వెనుక అధికార పార్టీకి చెందిన పెద్దల హస్తం ఉందన్నది స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే బాధితులపైనే తప్పుడు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బెదిరింపులు చేయడం చూస్తే, ఈ వ్యవహారంలో అధికార దుర్వినియోగం ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందని పేర్కొన్నారు. బాధితుల వద్ద ఉన్న డాక్యుమెంట్లను కనీసం పరిశీలించకుండానే మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు బాధితులను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ నిర్లక్ష్యంపై తాను జిల్లా కలెక్టర్ కి తక్షణమే ఫిర్యాదు చేస్తానని, అలాగే పోలీస్ అధికారుల వైఖరిపై జిల్లా ఎస్పీ కి అధికారికంగా ఫిర్యాదు చేస్తానని మీడియా సమక్షంలో స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ వ్యవహారంలో బాధితులకు న్యాయం జరగకపోతే వారి పక్షాన పూర్తి స్థాయిలో న్యాయపోరాటం చేస్తానని, కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చినా బాధితులకు కావాల్సిన అన్ని రకాల న్యాయపరమైన సహాయం, డాక్యుమెంటేషన్, లీగల్ సపోర్ట్ సమకూర్చి వారి పక్కనే నిలబడతానని బుట్టా రేణుక హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ గానీ, జిల్లా ఎస్పీ గానీ ఈ సమస్యను సమగ్రంగా విచారించి న్యాయం చేయడంలో విఫలమైతే, ఈ అంశాన్ని రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారుల దృష్టికి, అవసరమైతే మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూడా వెనుకాడబోనని ఆమె స్పష్టం చేశారు. ఈ మొత్తం అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర మంత్రి గౌరవనీయులు నారా లోకేష్ కి మీడియా ముఖంగా వినవించుకుంటూ, పార్టీలకు అతీతంగా ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని నిజమైన యజమానులకు వారి స్థలాలను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కబ్జాదారులు బలవంతంగా స్థలాల్లో బండలు పాతుతూ, షెడ్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ వివాదం పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బాధితులు గానీ, కబ్జాదారులు గానీ ఆ స్థలాల్లోకి వెళ్లకుండా తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని, పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. బాధితుల సమస్యలను ప్రత్యక్షంగా విని, వారి వద్ద ఉన్న అన్ని పత్రాలను సమగ్రంగా పరిశీలించి న్యాయమైన నిర్ణయం తీసుకుని వెంటనే న్యాయం చేయాలని మాజీ ఎంపీ బుట్టా రేణుక విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై బాధితులు సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి , డిప్యూటీ ముఖ్యమంత్రి , మంత్రి నారా లోకేష్ ని ట్యాగ్ చేస్తూ తమ గోడును వినిపించాలని సూచిస్తూ, తాను కూడా ట్విట్టర్ ద్వారా ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని మీడియా సమక్షంలో ప్రకటించారు.

ఆదివారం 25-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1



# జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే





**నాగర్ కర్నూల్, ప్రతినిధి/ శ్రీనివాస్ జనవరి 24 (పల్లె వెలుగు ) :**
రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే కార్యక్రమం తేదీ 24-01-2026న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు, నాగర్ కర్నూల్‌లో కార్యక్రమం నిర్వహణ. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఆదేశాలతో కార్యక్రమం ఏర్పాటు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి ఏ.శ్రీదేవి సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నాగర్ కర్నూల్. ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటామని శ్రీదేవి వ్యాఖ్య. బాలికలపై లింగ వివక్ష తొలగించడం, వారి హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రతపై అవగాహన పెంపుదలే గర్ల్ చైల్డ్ డే లక్ష్యం. బాలిక శిశువులను రక్షించి, శక్తివంతులుగా మార్చితే దేశ అభివృద్ధికి బాటలు వేయవచ్చని పేర్కొన్న శ్రీదేవి. బాలికలను బాలురతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందని సూచన ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రశంస. విద్యార్థి దశలోనే సరైన మార్గాన్ని ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపు కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి జి.భవానీ బాయి పాల్గొనడం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుఅనంతరం నాగర్ కర్నూల్ సబ్ జైలును సందర్శించిన శ్రీమతి ఏ.శ్రీదేవి. ఖైదీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీసిన డీఎల్ఎస్ఏ సెక్రటరీ. న్యాయవాది నియమించుకునే స్తోమత లేనివారికి ప్రభుత్వ న్యాయవాది అందిస్తామని హామీ జైలు వంటగది, పరిసరాల పరిశీలన. జైలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచన కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ గుణశేఖర్ నాయుడు పాల్గొనడం జరిగింది.

## జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**బద్వేల్ జనవరి 24 (పల్లె వెలుగు )**
జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా మరియు సమాన భాగస్వామ్యంతో ముందుకు సాగడం ద్వారా ప్రతి బాలిక హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం వికసిత భారత నిర్మాణ లక్ష్యంగా బాలికలు, మహిళల సాధికారతకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడమే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ బాలికల అభ్యున్నతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇంటింటి చెత్తసేకరణ వంద శాతం జరగాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**తడి, పొడి చెత్తా వేర్వేరుగా సేకరించాలి**

**బ్లాక్ స్పాట్స్ పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు చర్యలు**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు నగరంలో ఇంటింటి చెత్తా సేకరణ వంద శాతం పక్కాగా అమలయ్యేలా అన్ని శానిటేషన్ డివిజన్లలో కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తడి, పొడి చెత్తాను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజూ 100 శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరిగేలా సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అలసత్వం లేదా మిస్ అవ్వడం జరిగితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లాక్ స్పాట్స్ ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో మళ్లీ చెత్తా వేయకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్ ద్వారా వాహనాల కదలికలను పర్యవేక్షించాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రధాన రహదారులు, మార్కెట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ల వద్ద పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. మురుగు కాలువల క్లీనింగ్, డీ-సిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నెగటివ్ ఫీడ్‌బ్యాక్ లేదా ఫిర్యాదు వచ్చిన రోజే ఫీల్డ్ విజిట్ చేసి సమస్యను పరిష్కరించి క్లోజ్ చేయాలని సూచించారు. స్లూ ఫీల్డ్ టీమ్‌లు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించేలా పనిచేయాలని, ప్రతి ఫిర్యాదుపై పూర్తి బాధ్యతతో స్పందించాలని కమిషనర్ తెలిపారు. ఫీల్డ్ సిబ్బంది పనితీరు మెరుగుపడితేనే నగరంలో పరిశు భ్రత స్థాయి మరింత పెరుగుతుందని అన్నారు. రేపటి నుంచి అన్ని ఫీల్డ్ సిబ్బంది, ఐవిఆర్ఎస్ సూపర్‌వైజర్లు పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జీరో గ్యాప్ శానిటేషన్ అమలుపై ప్రజల్లో అవగాహన

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**




**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏ.క్యాంపులో కుడ కార్యాలయ ప్రాంగణంలో జీరో గ్యాప్ శానిటేషన్ అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓపెన్ డిఫెకేషన్ పూర్తిగా




నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి వినియోగం తప్పనిసరి అంశాలపై వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా శానిటేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులు శాస్త్రీయంగా నిర్వహించాలని తెలిపారు. ఫీకల్ స్లడ్జ్‌ను బహిరంగ ప్రదేశాల్లో, కాలువల్లో, జలవనరుల్లో పడేయకుండా నిషేధం ఉన్నట్లు వివరించారు. ఫీకల్ స్లడ్జ్ సేకరణ, తరలింపు, శుద్ధి చర్యలు నిబంధనల ప్రకారమే జరగాలని పేర్కొన్నారు. అలాగే డ్రెయిన్లు, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులు మెకానైజ్డ్ విధానంలోనే నిర్వహించాలని తెలిపారు. ప్రమాదకర పారిశుద్ధ్య పనుల్లో మానవీయంగా దిగడం పూర్తిగా నిషేధమని, భద్రతా నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజా మరుగుదొడ్లు, పాఠశాలలు, మార్కెట్లు, బస్టాండ్లలో ఉన్న మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, నీటి సరఫరా, లైటింగ్, వినియోగ సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు సూచించారు. ప్రజలు మరుగుదొడ్లను సక్రమంగా వినియోగిస్తూ జీరో గ్యాప్ శానిటేషన్ లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం







**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు.**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జాతీయ బాలికల దినోత్సవం“ సందర్భంగా బాలికలకు ఉన్నటువంటి హక్కులు, సంరక్షణ, విద్య వలన కలిగే ఉపయోగాలు, సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, బాలికల పట్ల చూపుతున్న అసమానతలను, బాల్యవివాహాలు, వాటివల్ల వచ్చే సమస్యలపై అవగాహన కల్పించారు. బాలికలు, మహిళల పై జరిగే నేర నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, అనుమానాస్పద ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ...ఎమైనా సమస్యలు ఉంటే మహిళలు, బాలికలు భయపడకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. పోలీస్ సేవల గురించి వివరించారు. వాటికి ఏ విధంగా స్పందించాలో తెలియజేశారు. అత్యవసర సమయాలల్లో డయల్ 112, డయల్ 100, 1098, 1930, 181 నెంబర్ల యొక్క ఉపయోగాల గురించి వివరించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
ఆదివారం 25-01-2026

# మావోయిస్టుల అరెస్టు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట



**నాగర్ కర్నూల్, ప్రతినిధి/ శ్రీనివాస్ జనవరి 24 (పల్లె వెలుగు) :**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఇద్దరు మావోయిస్టుల అరెస్ట్ చేసిన పోలీసులు మావోయిస్టులకు సహకరించిన ముగ్గురు సానుభూతిపరులు అదుపులోకి మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు బృందం వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారిగా గుర్తింపు వారం రోజులుగా అచ్చంపేట ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం. నిఘా ఉంచి ఆపరేషన్ నిర్వహించిన పోలీస్ బృందాలు. శాంతి భద్రతలకు భంగం కలిగించే యత్నంపై కఠిన చర్యలు తిసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో అప్రమత్తంగా ఉన్న పోలీసు యంత్రాంగం.

# కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**ప్రజల భద్రతే లక్ష్యం-కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్.**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని కర్నూలు బస్టాండ్ లో కర్నూలు పోలీసులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో, పార్శిల్ కార్యాలయం, బైక్ ల పార్కింగ్ ప్రదేశాల దగ్గర తనిఖీలు చేశారు.కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యం లో ఈ ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ మాట్లాడుతూ రిపబ్లిక్ డే పురస్కరించుకుని ప్రజల భద్రత లక్ష్యంగా కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా , అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ముందస్తుగా తనిఖీలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు డి.ఎస్.పి తో పాటు కర్నూలు పట్టణ సిఐలు విక్రమ సింహా, చంద్రబాబు నాయుడు, నాగరాజారావు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రథసప్తమికి సర్వం సిద్ధం

**పల్లె వెలుగు**
జిల్లాలో ఏకైక ఆదిత్యుని ఆలయం.. పార్వతీ పురంలోని సూర్యపీఠం రథసప్తమి వేడుకలకు ముస్తాబైంది. ఆదివారం వైభవంగా వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆరోగ్య ప్రదాత, ప్రత్యక్ష దైవం సూర్యనారాయణ స్వామి దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి 20 వేల మంది భక్తులు రానున్నట్లు అంచనా.

# ప్రజల రక్షణ,భద్రతే లక్ష్యంగా నంద్యాల ఆర్ టి సి బస్టాండ్ ప్రాంగణంలో విస్తృత తనిఖీ







**-ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి .**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లా ప్రజల రక్షణ, భద్రతే లక్ష్యంగా విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ సూచనలతో నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఆర్ టి సి బస్టాండ్ నందు పోలీసు సిబ్బందితోపాటు పోలీస్ జాగిలాలతో మరియు బాంబు స్క్వాడ్ బృందంతో ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంతో పాటు, పార్శిల్ కార్యాలయం, బైక్ ల పార్కింగ్ ప్రదేశాల దగ్గర తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మట్లాడుతూ ప్రజల రక్షణ భద్రతే లక్ష్యంగా బస్టాండ్ లో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా , అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ముందస్తుగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఏదైనా అనుమానాస్పద వస్తువులు కానీ అనుమానాస్పద వ్యక్తులు కానీ కనిపిస్తే వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్ అధికారులకు కానీ 100,112 టోల్ ఫ్రీ నంబర్లకు కానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచుతామని విజ్ఞప్తి చేశారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం







**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ .**
**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**పల్లె వెలుగు కర్నూల్ రిపోర్టర్ :**
ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి జనవరి 23 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ – చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 627 మంది పై , హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 585 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 89 మంది పై ఈ – చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 582 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 986 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# టీ20 ప్రపంచ కప్ 2026: బంగ్లాదేశ్‌పై వేటు-స్కాట్లాండ్‌ను రిప్లేస్‌మెంట్‌గా ప్రకటించిన ఐసీసీ

**పల్లె వెలుగు**
ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్‌ను ఐసీసీ బహిష్కరించింది. భద్రతా కారణాలను సాకుగా చూపుతూ భారత్‌కు రావడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) నిరాకరించడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఐసీసీ వర్గాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ జట్టును టోర్నీలోకి తీసుకున్నట్లు ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. అయితే ప్రపంచ కప్ చరిత్రలో ఒక జట్టును ఈ విధంగా బయటకు పంపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com